# MEMBERSHIP APPLICATION

## AMERICAN TELUGU ASSOCIATION

*"A commitment to fairness and excellence"*

P.O. Box 4496, Naperville, IL 60567 • (630) 783-2250 • Fax (630) 783-2251 • **www.ataworld.org**

Name ____________, ____________ ____________ Profession ____________
Last First Middle

Spouse's Name ______________________ Profession ____________

Telephone ______________________ e-mail address: ______________________

Address ____________________________________________
Street City State Zip Code

Children (Name & Age) 1. ______________ 2. ______________
2. ______________ 4. ______________

**GENERAL DONATIONS TO ATA**

Towards: ______________ Amount $__________.

**MEMBERSHIP FORM**

**MEMBERSHIP CATEGORY**

☐ Grand Patron $5,000 ☐ Patron $1,000 ☐ Life $100

**MEMBERSHIP DEFINITION AND QUALIFICATIONS**

Definition: Grand Patrons, Patrons and Life Members are entitled to family membership.

Qualifications: Any person becoming a member of ATA shall:

A. Fill out the membership application form.
B. Pay the appropriate membership dues in one installment.
C. Abide by the objectives and purposes of ATA as defined in ATA constitution.
D. Be at least 18 years of age.

______________________ __________
Signature Date

**ATA SPONSORED PROJECTS**

- VIDYA DANAM (Scholarships for high school students in A.P.) $ __________
- FLUOROSIS PREVENTION IN A.P. $ __________
- HIV/AIDS EDUCATION (In High Schools and Colleges in A.P.) $ __________
- OTHER (Describe) ______________ $ __________

For additional information :
Please contact atahome@ameritech.net

Total Amount Enclosed: $ __________. Check No: __________ Date: __________

Please charge $__________ VISA/MC/AMEX No: __________ Exp. Date__________

______________________ __________
Signature Date

***Please mail the checks to: American Telugu Association, P.O. Box 4496, Naperville, IL 60567***

**Official Use Only**

Member ID __________

Category ID __________

Date: __________

*Revised Aug. 05*

Membership solicited by: ______________________

**Please visit our website: www.ataworld.org**

# నమ్మకం

**2007 అమెరికా భారతి కథల పోటీలో మూడవబహుమతి పొందిన కథ**

**రామకృష్ణ పొదిల**

ఆ ఊరిపేరు లల్లూతండా.

అందమైన ఆంధ్రదేశంలో అది మరొక అందమైన ప్రాంతం. లచ్చి అంటే అక్కడ తెలియని వారు బహుశా ఉండరు. పక్కనే ఉన్న టౌన్‌లోకి వెళ్ళి సపోటాలు, మామిడి పళ్ళు, కూరగాయలు... ఇలా రకరకాల సరుకులు, వస్తువులు ఋతువుని బట్టి అమ్ముకుంటారు ఆ ఊరివారు. బేరగాళ్ళని ఆ ఒడ్డు అవతల నిల్చోబెట్టి రెండింతల లాభానికి సరుకు అమ్మే అమ్మాయి లచ్చి.

ఒక విధంగా చెప్పాలంటే ఆ ఊరికి మకుటంలేని విశ్వసుందరి లచ్చి. ఆమెతో మాట్లాడటానికి చాలా చతురులయ్యి ఉండాలి. తన చాతుర్యంతో, వ్యంగ్యంతో సాయంత్రం ఐదుకల్లా సరుకు అంతా అమ్మేసి ఇంటికి వెళ్ళి పోతుంది. ఆమె తండ్రి బనోతురాజు– చనిపోయాడు. తప్పతాగి రాత్రి ఇంటికి తిరిగి వస్తుండగా కాలుజారి, చెరువులో పడి ఈదలేక, ఈతరాక చనిపోయాడు. చెరువులోనేకాదు అతను జీవితంలోనూ ఈదలేక పోయాడు.

● ● ●

రోజూ తనకు ఆదారివెంటే నడిచి విసుగు పుట్టేది. అయినా తప్పదు మరి ఉద్యోగం కావాలి కదా! అతని పేరు సంతోష్. పేరుకు మాత్రమే తప్ప అతని జీవితంలో లేదు సంతోషం. చిన్నప్పుడు ఎబి లు చదివి పెద్దయ్యాక అది తిరగ చదివాడు – బిఏ పాసయ్యాడు. దానికి తగ్గ ఉద్యోగం వెతుక్కోవటం అంటే ఎక్కడా ఖాళీలు లేవు. రోజూ ఏదో ఒక ఆఫీసు చుట్టూ నడిచి, దాని వైశాల్యము, చుట్టుకొలత లెక్క పెడతాడే తప్ప ఉద్యోగ భాగ్యము మాత్రము కలగలేదు. తనకు ఎవరైనా పని చూపిస్తారేమో ? అని వెతుకుతుంటాడు. పొద్దున్నే ఆ హనుమంతుడికి, గణపతికి పూజచేసి" దేవుడా! నాకు ఉద్యోగం ఇప్పించే వారిని చూపించవయ్యా "అని దణ్ణంకూడా పెడతాడు. కాని ఆపైవాడికి తనమీద దయలేదని అతని భావన.

● ● ●

"ఓ సేటూ ! ఈ సారి ఉల్లిగడ్డలు వేసినా, డబ్బులు ఇయ్యడం యాదుమర్చినావు సాబు" అంటూ తనదైన శైలిలో అరిచింది లచ్చి. "ఇస్తాలేవమ్మా, పారిపోతానా ?" అన్నాడు ఆసూపర్ మార్కెట్ షావుకారు. "గదంతా నాకు ఎరుకలేదు, జల్దిజల్ది డబ్బులు ఇయ్యి మస్తుగ పని ఉంది" అని తిరుగువాదించింది లచ్చి. తను ......చదవక పోయినా ఒక లాయరులా వాదించి పారేస్తుంది.

"సర్లేగాని, ఈ రోజు సాయంత్రం మా యింటి కొచ్చి స్వీట్లు పట్టికెళ్ళు అబ్బాయి పుట్టిన రోజు"

" ఓ సేటూ ! నువ్వు మస్తు మంచోనివి, దేవుని లెక్క, సరుకు కొంటవు.. పిండోళ్ళ పుట్టిన దినానికి పిలుస్తువు" అని వెంటనే పొగిడేసిన ఆ లచ్చి ఈరోజుకి డబ్బుల్ని ఆదా చేసికొనవచ్చు అనుకొంది.

l l l

ఆ రోడ్డు పక్కగా ఉన్న పెద్దచెట్టుకి బొట్లుపెట్టి, దండలు వేసి దణ్ణము పెడుతున్నారు ప్రజలు. దాన్ని చూసి సంతోష్ వెళ్ళి అక్కడ ఒక మనిషిని అడిగాడు "ఇదేంటి? అని. అతడు ఇది బతుకమ్మతల్లి అని, అడిగిన వరాలని ఇ–మెయిల్ స్పీడులో ఇస్తుందని చెప్పాడు. అసలే ఉద్యోగం కోసం తాపత్రయ పడుతున్న సంతోష్‌కి ఇది నమ్మాలనిపించింది. వెంటనే ఆవృక్షరాజము ముందు నిలబడి " బతుకమ్మతల్లి ! నా జీవితంలో కొంచెం డబ్బు, ఉద్యోగం ఇయ్యి తల్లి, లేకపోతే ఇప్పించే వారిని చూపించు తల్లి" అని దణ్ణం పెట్టుకొని కళ్ళుతెరిచాడు. తనకు తరువుకు మధ్య వేరే తనువు కనిపించింది – అదే లచ్చి. బతుకమ్మ తల్లికి తమాషాగా ఉంది నా జీవితము, ఉద్యోగ ప్రదాయినిని చూపమంటే ఈ పిల్లని చూపింది అని అనుకున్నాడు సంతోష్.

తన పూజాకార్యక్రమాలు కానిచ్చి లచ్చి రైతుబజార్లో ఉన్న అమ్మదగ్గరికి వెళ్ళింది. "అమ్మా ! పిండోల్నిది పుట్టిన దినమంట. పొద్దుగాల సేటు ఇంటికి రమ్మందు" అని చిన్నపిల్లవాని ఉత్సాహంతో చెప్పింది. ఉన్నకూరగాయల్ని సగం చేసుకొని జోరు జోరుగా అమ్మేసింది లచ్చి.

తిరిగి ఇంటికి వెళుతుండగా తనురోజూ తిరిగి విసిగి పోయిన ఆదారిలో సంతోష్‌కి కనిపించాడు నారాయణ. తన బి.ఎ. క్లాస్‌మేట్. ఎలాఉన్నావు, ఏమిటి అని క్షేమ సమాచారాలు తెలుసుకొని టీ కొట్టు దగ్గర కూర్చొని ఇద్దరు కబుర్లు చెప్పుకుంటున్నారు. నారాయణ తను పక్కనే ఉన్న సూపర్ మార్కెట్‌లో పని చేస్తున్నానని చెప్పాడు. తనకు మిలిటరీలో చేరాలని పెద్ద ఆశ. ఇన్నాళ్ళకి అవకాశం వచ్చింది. గుమాస్తా ఉద్యోగం వదిలేసి పంజాబు వెళుతున్నానని చెప్పాడు. సంతోష్ ఆకాశంపైకి ఎగిరాడు. నారాయణతో పాటు ఆ సూపర్ మార్కెట్ ఓనరు యింటికి సాయంత్రమే బయలుదేరాడు. అక్కడకు వెళ్ళేసరికి ఆ సూపర్ మార్కెట్ ఓనరు అబ్బాయి పుట్టినరోజని అర్థమయ్యింది వాళ్ళకి. నీరుగారి పోయాడు సంతోష్. అయినా, ఆ ఉద్యోగానికి ముందుగానే ఇద్దరు పోటీగా ఉన్నారని నారాయణచెప్పడంతో తన ఆశలు వదులుకున్నాడు. బతుకమ్మ తల్లిపైన అతని నమ్మకం మెల్లమెల్లగా తగ్గింది. కాని ఏదోమూల బతుకమ్మ బతుకు తెరువు చూపిస్తుందని ఆశ.

"రెండు అగ్గిపెట్టెలు తీసుకొని రా" అంటూ సంతోష్‌కి డబ్బులిచ్చాడు నారాయణ. గమ్మున వెళ్ళి తీసుకొచ్చాడు సంతోష్. ఆ సూపర్ మార్కెట్‌లో గుమాస్తా ఉద్యోగము ఖాళీగా ఉందని

కాకాపట్టటానికి అనేక కష్టాలు పడుతున్నాడు అతను, తన జీవితంలో లేని లక్ష్మీదేవిని సంపాందించు కోవడానికి.

“ క్యాండిల్ వెలిగించి ఆర్పేస్తే అది అపశకునం కదా ! “అన్నాడు అక్కడ ఎవడో. సంతోష్ దానికి “నాయనా! క్యాండిల్ లా జీవితం కరిగిపోకూడదని ఆర్పేస్తారు కాని అది అపశకునం కాదు” అన్నాడు.

ఇంతలో “ధమ్ !!” అని శబ్దం అయ్యింది.

“అయ్యో సేటూ ! మా తల్లి బాయిలో పడింది” అని భోరున ఏడ్చింది లచ్చి. అందరూ బావిచుట్టూ గమికూడారు. లోపల ఈతరాక తల్లడిల్లుతోంది ఆతల్లి. లచ్చి తండ్రిలాగే తల్లికి కూడా ఈతరాదు. తన భావి జీవితం బావిలో ఉందని షావుకారు చూస్తుండగా పరుగెట్టికెళ్ళి అందులోకి దూకేశాడు సంతోష్. కష్టపడి ఆమెను పైకి లాగి తీసుకొచ్చాడు.

షావుకారు దగ్గర ఉద్యోగం కాదు కాని లచ్చి దగ్గర మనసుని దోచేశాడు. పక్కనే ఉన్న నారాయణవచ్చి అన్నాడు అంతాబతుకమ్మ తల్లి దయ అని....

---

పొదిల రామకృష్ణగారు ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (రూర్కీ)లో భౌతిక శాస్త్రంలో ఎం.ఎస్. సి వరకు చదివి ప్రస్తుతము క్లెమ్సన్ యూనివర్శిటీ (క్లెమ్సన్, సౌత్ కరోలైనా) లో నానో టెక్నాలజిలో పి. హెచ్.డి చేస్తున్నారు. తెలుగులో కధలు, కవితలు వ్రాయటము, నటించడం మరియు నాటకాలకు దర్శకత్వం వహించడం రామకృష్ణగారి అభిరుచులు.



# వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా

(A non-Profit Texas Corporation established in 1994 to promote Telugu language, literature, creative writing and charity)

Phone: 832 594 9054, E-mail: rvanguri@wt.net


నూతన సంవత్సర శుభాకాంక్షలతో

## 13వ ఉగాది ఉత్తమ రచనల పోటీ

గత 12 సంవత్సరాల సంప్రదాయాన్ని అనుసరిస్తూ, సర్వధారి నామ సంవత్సర ఉగాది (ఏప్రిల్ 7, 2008) సందర్భంగా వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా వారు 13 వ ఉత్తమ రచనల పోటీ నిర్వహిస్తున్నారు. విదేశాలలో తెలుగు భాషని, సృజనాత్మక రచనలను ప్రోత్సహించే ఉద్దేశ్యంతో నిర్వహించబడుతున్న ఈ పోటీలలో ఉత్తర అమెరికాలోనూ, మాతృభూమిని వదలి ఇతర దేశాలలో నివసిస్తున్న ప్రవాసాంధ్ర రచయితలు మాత్రమే ఈ పోటీలో పాల్గొనడానికి అర్హులు. విదేశాంధ్ర రచయితలందరూ ఈ పోటీలకి ఉత్సాహంగా రచనలు పంపించి, తమ సృజనాత్మకతని పంచుకుని, ఈ పోటీలని మరొక సారి దిగ్విజయం చేయవలసినదిగా నిర్వాహకులు కోరుతున్నారు. విజేతలకి ప్రశంసా పత్రంతో ఈ క్రింది విధంగా పారితోషికం కూడా ఇవ్వబడుతుంది.

ఉత్తమ కథానిక: **(రెండు బహుమతులు): ఒక్కొక్కటీ US$116**

ఉత్తమ కవిత: **(రెండు బహుమతులు): ఒక్కొక్కటీ US$116**

ఉత్తమ వ్యాసం: **(రెండు బహుమతులు): ఒక్కొక్కటీ US$116**

ఉత్తమ నవల: **(రెండు బహుమతులు): ఒక్కొక్కటీ US$250**

### ఈ సంవత్సర ప్రత్యేకం

మొదటి సారిగా కలం పట్టిన రచయితలకు ప్రత్యేక బహుమతులు.

కథలు, కవితలూ, వ్యాసాలూ, నవలలూ మాకు చేరవలసిన ఆఖరి తేదీ: ఏప్రిల్ 7, 2008 (ఉగాది)

**Last Date for sending entries: April 7, 2008**

### ముఖ్య గమనికలు

1. తెలుగులో కథానికలు, కవితలు, వ్యాసాలూ వ్రాతప్రతిలో పదిహేను పేజీల లోపు ఉంటే బావుంటుంది.
2. రచయితలు తమకు నచ్చిన ఇతివృత్తాన్ని ఎన్నుకోవచ్చును. కానీ విదేశాలలో ఉన్న తెలుగు వారి జీవితం, భాషా, సాహిత్యాలపై ప్రపంచీకరణ ప్రభావం, విదేశాలలో తెలుగు యువతరం సమస్యలూ, సంఘర్షణలూ, అనేక దేశాలలో (ముఖ్యంగా అమెరికా) వలస విధానాల ప్రభావం (ఇమ్మిగ్రేషన్ సమస్యలు), విదేశాలలో తెలుగు సంస్కృతి పోషణలో స్థానిక సంస్థల ప్రయత్నాలలో మంచీ, చెడూ, తెలుగు టీవీల ప్రభావం మొదలైన ఆధునిక అంశాలపై మంచి రచనలు కోరుకుంటున్నాం.
3. విదేశాంధ్ర రచయితల అముద్రిత (స్వంత బ్లాగులు, వెబ్ సైట్స్, పత్రికలు మొదలైనవి), స్వీయ రచనలు మాత్రమే పోటీకి స్వీకరించబడతాయి. కలం పేరుతో వ్రాసినా, అసలు పేరు, చిరునామా, ఫోన్ నెంబరు, విద్యుల్లేఖ చిరునామా (ఈ మెయిల్ అడ్రసు) మాకు తప్పకుండా తెలియపరచాలి.
4. విజేతల ఎన్నిక అజ్ఞాత న్యాయనిర్ణేతలు నిర్ణయిస్తారు.
5. బహుమతి పొందిన రచనలు, ప్రచురణార్హమైన ఇతర రచనలు మా వీలుని బట్టి ప్రచురించే ఏర్పాట్లు చేస్తాం. ఫలితాలు ప్రకటించేలోపుగా (జూన్ 1, 2008 లేదా లోపునే) తమ రచనలని ఇంకెక్కడా ప్రచురించవద్దని రచయితలని కోరుతున్నాం.
6. అన్ని విషయాలలోనూ నిర్వాహకులదే తుది నిర్ణయం.

### How to Send

By email with PDF attachments to rvanguri@wt.net
with copy to phspvr@physics.emory.edu

**Hand written or type set Hard Copy by snail mail to:**

Vanguri Foundation of America, Inc.
P.O. Box 1948
Stafford, TX 77497

### For More Information


Chitten Raju Vanguri
Mobile Phone: 832 594 9054
E-mail: rvanguri@wt.net

Pemmaraju Venugopala Rao
(Atlanta, GA)
Chief Editor
Work Phone: 404 727 4297
E-mail: phspvr@physics.emory.edu

# మానవులంతా ఈ భువిపై.... అదే పదివేలు

**శాంతిశ్రీ తలకాల**

" కళ్యాణి రాగాలు" ఆలపించక పోయినా పర్వాలేదు
" అశుభ సంకల్పాల గీతాలు" ఆలపించకున్నచాలు... అదే పదివేలు
" హంసధ్వని" రాగాలు చేయలేక పోయినా పర్వాలేదు
" హింస ధ్వను"లతో జగతిని హోరెత్తించకున్న చాలు... అదే పదివేలు
" సంగీత ఝురులు" పలికించకపోయినా పర్వాలేదు
" సమతాభావాల గీతాలు" పలికించగలిగిన చాలు.. అదే పదివేలు

" (సాటిలేని) స్వరకర్తలు" కాలేకపోయినా పర్వాలేదు
" (సాటిరాని) మానవతాకర్తలు" కండి చాలు... అదే పదివేలు
" ఆస్తులు – అంతస్థులు" త్యాగం చేయలేకపోయినా పర్వాలేదు
అంతరంగంలో కాసింత స్థానం 'మానవశ్రేయస్సు' కివ్వండి చాలు... అదే పదివేలు
" మీ పలుకుబడిని" పణంగా పెట్టలేకపోయినా పర్వాలేదు
మీరు పలికే ప్రతిపలుకు 'విశ్వప్రగతి' కితోడ్పడిన చాలు... అదే పదివేలు

" సమాజసేవ" కొరకు సంఘాలు స్థాపించలేకపోయినా పర్వాలేదు
ఎటువంటి 'భేద భావం' లేకుండా మీవంతుగా మసలుకున్నచాలు... అదే పదివేలు
నానాటికీ పెరిగిపోతున్న
'అవినీతి, హింస'లను చూసి ఆవేదన చెందలేకపోయినా పర్వాలేదు
మీ వంతుగా మీరు అటువంటి అకృత్యాలకు పాల్పడకున్నచాలు... అదే పదివేలు
పరులను ప్రేమించ లేకున్నా, వారికి మంచి చేయలేక పోయినా పర్వాలేదు
తగని ద్వేషముతో బాధింప కున్న, చెడు తలపెట్టకున్నచాలు... అదే పదివేలు
"సర్వజీవులను 'కరుణ'తో సాకలేకపోయినా పర్వాలేదు
'జీవహింస' (రాక్షసుల వలె) చేయకున్నచాలు..... అదే పదివేలు

అనాధలను ఆదరించి అక్కున చేర్చుకోలేకపోయినా పర్వాలేదు
అందరూ ఉన్నవారిని, అన్నీ ఉన్నవారిని మీ 'నిరాదరణ' తో
అభాగ్యులు చేయకున్న చాలు... అదే పదివేలు
కనిపెంచిన తల్లిదండ్రులను 'భోగభాగ్యాల'లో కడవరకూ
తేలియాడించ లేకున్నా పర్వాలేదు
కరుడుగట్టిన హృదయాలతో.. కట్టు బట్టలతో వారిని
వృద్ధాశ్రమాలకు తన్ని తగలేయకున్నచాలు ...
పచ్చడి మెతుకులయినా, పట్టెడన్నం 'ప్రేమ'గా పెట్టిన చాలు... అదే పదివేలు

యువత 'దేశప్రగతి'కి పాటుపడే పౌరులు కాలేకపోయినా పర్వాలేదు
'దేశ ప్రతిష్ఠ' కు భంగం కలిగించే పనులు చేయకున్న చాలు...అదేపదివేలు
జన్మనిచ్చిన బిడ్డలకు మీ కాలమంతా ఈయలేకున్నా పర్వాలేదు
ఘడియైనా వారితో ప్రేమగా గడిపిన చాలు...అదే పదివేలు
మనిషి జీవితానికి 'పునాది' అయిన బాల్యంలో మీ పిల్లలను
అష్టైశ్వర్యాలతో అల్లారుముద్దుగా పెంచలేకపోయినా పర్వాలేదు
గోరు ముద్దలు తినిపించే వేళలో చక్కని ప్రబోధ గీతాలతో లాలిస్తూ
పెంచినచాలు ... అదే పదివేలు
రాతిని నాతిగ చేసిన 'రామపాదం' కాలేకపోయినా పర్వాలేదు
నాతిని నాతిగ బ్రతకినివ్వగలిగే 'నరపాదం' అయిన చాలు... అదేపదివేలు
"మానవుడే మహనీయుడు" అన్న సత్యాన్ని మరచినా పర్వాలేదు
నేటిమానవా !
నీవు 'మనిషి' వి అన్న సంగతి మరవకున్న చాలు... అదే పదివేలు

# ATA Awards

## "Call for Nominations"

The awards committee of ATA is soliciting nominations for the prestigious ATA awards to be presented at the:

## 10th ATA Conference & Youth Convention

**July 3rd – 5th, 2008, Prudential Center, Newark, NJ**

American Telugu Association (ATA) recognizes and honors outstanding individuals of Telugu origin residing in United States of America who have achieved significant successes in their professional, literary, arts and performance fields or have contributed to humanitarian/community causes along with prominent individuals of our Telugu land in India, at the upcoming 10th ATA conference. ATA is proud and humbled to recognize such individuals who excelled in their profession or community service. The Awards committee requests your support and active participation in nominating individuals for the following categories:

1. Life Time Achievement in any field
2. Business
3. Community Service
4. Engineering – Computers/Technologies
5. Medicine
6. Science
7. Telugu Literature
8. Performing Arts
9. Youth
10. Entrepreneurship

Please download the 'Nomination Form' from the conference website at **www.ataworld.org/2008** by navigating to 'committees' and then to 'awards committee' and send in the completed form along with supporting documents via e-mail to: **awards@ataworld.org** on or before **April 30, 2008**. If you need additional information or have questions, please contact us at: **awards@ataworld.org**. This is a great opportunity to recognize and applaud the achievements of our fellow Telugus who have made name for themselves and also brought fame to our Motherland. It is only possible through your participation, therefore, we are counting on your active participation in submitting the nominations.

Awards Committee

Sambi Reddy Avutu, Chair (Science)
Vidyasagar Annam, Co-Chair (Medicine)
Sarada Purna Sonty (Literature)
Lakshmana Rao JV (Journalism)
Hanumantha Reddy, Advisor (Engineering)
Parasuram Pinnapureddy, Advisor
Chandra Reddy, President of ATA (Medicine)
Vijayapal Reddy, National Coordinator (Business)

Passion for Our Culture Compassion for Our People

## AMERICAN TELUGU ASSOCIATION

PRESENTS

# 10th ATA Conference
# Youth Convention

**Prudential Center**

**Newark, NJ**

**3rd, 4th and 5th July 2008**

**Mark Your Calendars - Don't Miss It**

- Cultural Programs
- Business Seminars
- Symposiums
- Literary Programs
- Panel Discussions
- Musical Night
- Kavi Sammelanam
- Delicious Food
- Youth Programs
- Fashion Show
- Telugu Ghazals
- Kalyanotsavam




For information please visit **www.ataworld.org** or **email:info@ataworld.org**

# AMERICAN TELUGU ASSOCIATION

**10th ATA Conference and Youth Convention**
**Venue : Prudential Center, Newark, NJ 07102**
**July 3rd - July 5th 2008**
**www.ataworld.org**



## REGISTRATION / DONATION FORM

**Name:** ______________________________________________
Last First Middle
**Spouse:** ______________________________________________

**Family Members (Unmarried Children & Dependents):** | **For Youth Activities: Please Check the age group**

1: ________________________ Age 6-11 [ ] 12-17 [ ] 18-20 [ ] 21 and above [ ]

2: ________________________ Age 6-11 [ ] 12-17 [ ] 18-20 [ ] 21 and above [ ]

3: ________________________ Age 6-11 [ ] 12-17 [ ] 18-20 [ ] 21 and above [ ]

4: ________________________ Age 6-11 [ ] 12-17 [ ] 18-20 [ ] 21 and above [ ]

Interest in Marriage Link: [ ]

**Address:** ______________________________________________

**City:** ____________________ **State:** ______________ **Zip:** __________

**Phone:** ____________________ **Fax:** ______________ **E-mail:** ____________________

| Registration Categories: | Member | Non-Member | After 06/01/08 | Number | Total |
|---|---|---|---|---|---|
| 1. Couple (Wife & Husband) | $350 | $375 | Add $25 | ______ | _______ |
| 2. Additional family members (Age 7 - 18, 6 & under free) | $75 | $110 | Add $0 | ______ | _______ |
| 3. Additional family members (Adults in the household) | $100 | $125 | Add $0 | ______ | _______ |
| 4. Single Adult | $200 | $220 | Add $10 | ______ | _______ |
| 5. *Student/Foreign Visitor/Senior Citizen | $100 | $110 | Add $0 | ______ | _______ |
| 6. Banquet | $75 | $85 | Add $10 | ______ | _______ |
| 7. CME | $125 | $150 | Add $0 | ______ | _______ |
| 8. Donation | | | | ______ | _______ |
| BE A MEMBER OF ATA AND SAVE ON REGISTRATION FEE. VISIT WWW.ATAWORLD.ORG | | | | Total Amount | _______ |

### Donor's Registration Categories:

| | | | |
|---|---|---|---|
| ( ) Great Grand Sponsor | $50000 – up | Special "Samrat" Package | $ |
| ( ) Grand Sponsor | $25000 – $49999 | Special "Maharaja" Package | $ |
| ( ) Grand Benefactor | $10000 – $24999 | Family registration + CME + 3 rooms for 3 nights + banquet tickets | $ |
| ( ) Benefactor | $5000 – $9999 | Family registration + CME + 2 rooms for 3 nights + banquet tickets | $ |
| ( ) Grand Patron | $2500 – $4999 | Family registration + CME + 1 room for 3 nights + 4 banquet tickets | $ |
| ( ) Patron | $1000 - $2499 | ** Family registration + 2 banquet tickets | |

*All registrations are on first come first serve basis only.* Copy of student I.D. or Visitor's Visa must be presented when collecting the registration kit.*

** Family Includes 2 Adults and 2 Children

**MAKE CHECKS PAYABLE TO: 10th ATA CONFERENCE**

**Mail the registration form and the checks to: 10th ATA Conference P.O. BOX 677, Melville, NY, 11747**

*For More Information contact Shiva Kumar Muthiki at 631-940-0682 or Venkat Pulleti at 551-998-7717 or email at Registration@ataworld.org*

**For online registration and 10th ATA Conference & Youth Convention programs and updates please visit our website www.ataworld.org/2008**

**Credit Card Information:**

Name: ______________________________

CC Nbr: ______________________________

Exp. Date: __________ Total Amt.$_________
Signature: ______________________________
Type of Card: MC/VI/AX/DS

**HOTEL RESERVATIONS**

For Hotel Information Visit
www.ataworld.org/2008

Please visit ATA convention site for
1. Chess and Carroms competitions
2. Youth Registration & Other Activities

**Registration Committee use:**

Date Rec: _______C K Nbr:____

Amt: __________Reg#:__________

Meal Tickets: ______thru_____

Banquet Tickets:______thru_____


ATA YOUTH'S NEXT
topcomic
We are looking for the funniest TELUGU Youth!
Think you are the One?
Be the Opening Act
for
The First Ever
ATA COMEDY SHOW
Instructions
1) Prepare a 5-minute demo of your best stand-up routine.
(All material must be original.)
2) Upload your video to YouTube, send the link and a completed application to youth@ataworld.org
Selection Process
1) Videos will be placed on the ATA website for YOUTH to vote for their favorite performances.
2) Top winner will open the comedy show at the 2008 ATA conference.
ATA Conference
and
Youth Convention
Prudential Center
New Jersey
Jul 3rd-5th, 2008
Please email questions to youth@ataworld.org
Deadline: May 03, 2008
ATA Youth
www.ataworld.org


We are looking for best dancers in the TELUGU community
www.ataworld.org
ATA YOUTH PRESENTS
SO YOU THINK YOU CAN
DANCE
Tollywood Edition
Prizes for Winners
Instructions
- Upload your video to YouTube and send the link and application to youth@ataworld.org.
- Dances should have 3 or more participants and music should be TELUGU!
Selection Process
- Videos will be placed on the ATA website for YOUTH to vote for their favorite performances.
- Top 5 winners perform on the main stage at the 2008 ATA conference.
ATA Conference and Youth Convention Prudential Center New Jersey Jul 3rd-5th, 2008
Please email questions to youth@ataworld.org
Deadline: May 03, 2008
ATA Youth

# ATA 2008 Conference Souvenir

## Invitation to Authors, Poets and Artists

# రచనలకు ఆహ్వానం

You are invited to send your literary and artistic works - stories, essays, poetry, plays, songs, jokes, photo essays, drawings - for publication in the Conference Souvenir of the upcoming ATA World Conference in July, 2008 in New York.

This will be the 10th such ATA world conference, and the theme of the conference is - “dasamaavataaram: telugu talliki haaraM, yuvataraaniki dvaaraM”. As creative artists, you can interpret this theme in your own way in your works as convenient.

This being a souvenir of the American Telugu Association, editorial preference will be given to articles dealing with issues of importance, relevance or interest to the American Telugu Diaspora. Preference Will also be given to writers living in the United States. Articles may be in Telugu or English. The Editorial committee will strive for a balanced mix of languages, in order to attract Telugu people of all ages and abilities to the souvenir.

The primary targets of these articles will be the pravaasaandhrulu living in the US, especially the Younger generation. As far as possible, articles should have broad appeal and should deal with issues of general interest. We would like to limit stories on problems of farmers, villagers, girijans etc., effects of globalization, local (Indian) politics (especially violent “revolutions”), and obscure social customs.Instead, we would like to see stories and explorations of issues of daily life in the US, the Immigrant experience, the points of view of loved ones left behind, the confusion of growing up in a Multicultural household, cultural clashes between generations especially children and grandparents, problems and situations faced by Telugu youth as they come of age in America, mixed race love and marriage, problems faced by first generation immigrants as they age and retire, religion, culture and Indianness in an alien land, and similar topics.

Articles submitted for publication must be original unpublished works, and may not be submitted for publication elsewhere until the souvenir is released or the material turned down for publication.

While articles in any literary form are welcome, the editorial committee has decided on the following prize/payment schedule to encourage certain forms:

1. **Short stories:** 5 First prizes of Rs.10,000 ($250) and 10 Second prizes of Rs.4000 ($100). Targeted length is about 7-8 printed or 15-20 handwritten pages, but any appropriate size is acceptable.

2. **Poems**: 5 First prizes of Rs.4000 ($100) and 10 Second prizes of Rs.2000 ($50)

3. **Naatikalu (Plays):** 5 First prizes of Rs.10,000 ($250) and 5 Second prizes of Rs.4000 ($100). This is

intended to be a resource for Telugu associations in the US, and should be suitable for performance in about 15 - 20 minutes. It may be a children's or adults' play.

**4. Geyam (Song):** 5 First prizes of Rs.4000 ($100). This is intended to be a resource for Telugu associations in the US. Some indication should be provided on how it is to be sung (either by specifying ragam, or by analogy with a well known song).

Electronic submissions are preferred. English articles may be sent as a M.S Word or text document. Telugu articles should be in Unicode, and may be sent as Word document or a Unicode text file. We recommend BARAHA (baraha.com) for generating Unicode Telugu documents.

Please email submissions to **editor@ata2008souvenir.info** or one of the editors below. In unavoidable cases, legible handwritten copies will be accepted.

If you are in India, please send your manuscripts to: Dr. Bhargavi Rao, 70 MIG, New Santoshnagar, Hyderabad 500059. In the US (or other places outside India), please send to Sreenadh Jonnavithula, 15 Buckingham Drive, Dix Hills, NY 11746.

**The last date for submissions is March 31, 2008**

The decision of the Editorial committee is final and no appeals will be entertained. While the exact procedure for review and acceptance is not finalized yet, we will make good faith attempts to have manuscripts reviewed by a number of competent people before decisions are taken. However, the final responsibility will rest with the Editor.

With your help and blessings, we will strive to make this ATA souvenir the best one yet!

Sincerely,

Sreenadh Jonnavithula, Editor (Souvenir Committee Chair)
sreenadh@ata2008souvenir.info

Apparao Sunkara, Associate Editor (Souvenir Committee Co-Chair)
apparao@ata2008souvenir.info

Bhargavi Rao, Associate Editor (Souvenir Committee)
bhargavi@ata2008souvenir.info


Sreenadh Jonnavithula


Apparao Sunkara


Bhargavi Rao

# యముడికి శిక్ష

**కొమరవోలు సరోజ**

అది కెనడాలో ఓ అందాల నగరం. యమధర్మరాజు చేతిలో బ్రీఫ్‌కేస్ పట్టుకుని, కస్టమ్స్ ఫార్మాలిటీస్ ముగించుకుని, తాపీగా అడుగులు వేస్తూ.... చేతిలోని గదను, గుండ్రంగా తిప్పుతూ చిద్విలాసంగా నవ్వుకోసాగాడు. ఏమి నా అదృష్టం! ఒక రచయిత్రి ప్రాణాలు తీసుకు వెళ్ళేందుకు కెనడా దేశం రాగలిగాను. అని ఒకటికి పదిసార్లు మీసాలు దువ్వుకుంటూ తనను తాను అభినందించు కున్నాడు. అంతరాత్మ యమరాజునో మొట్టికాయ మొట్టింది. "చాలు చాల్లే నీ ప్రతిభ ! గొప్ప గొప్ప దేశనాయకులు కూడా నువు భటుల్ని పంపగానే... కాఫీ తాగుతున్నా, స్నానం చేస్తున్నాకూడా అలాగే వచ్చేశారు పాపం ! ఈ మనిషేమో మహా మొండి ఘటం, నీ దూతల వల్ల కావటం లేదనేగా నువ్వు స్వయంగా బయల్దేరి వచ్చావ్? ఈ మంత్రం దానికే అంత బడాయి పోనక్కర్లేదులే" అంటోంది.

"సరే ఏడ్చి ముఖం కడుక్కున్నట్లేవుంది నీ సోది ! స్వర్గానికి వెళ్ళినా సవతి పోరు తప్పదన్నట్లు ఇప్పుడిక్కడ కూడా దాపురించావ్, నీతోనాకు చావొచ్చింది పడింది" విసుక్కున్నాడు రాజు. ఎయిర్ పోర్ట్‌లో నుండి బయటపడి కేబ్ (టాక్సీ) లో ఎక్కి దర్జాగా కాలుమీదకాలు వేసుకుని కూర్చున్నాడు. కేబ్ డ్రైవర్ వెనక్కి తిరిగి చూసి...." కాస్ట్యూమ్ చాలా బాగుంది. నేనొక రోజు రెంట్ చెయ్యొచ్చా?" కుతూహలంగా అడిగాడు.

"ఇదొక్కటే జత బట్టలు నాకున్నవి" తానూ నవ్వేడు యమ.

కేబ్ వందకిలో మీటర్ల వేగంతో అద్దంలా వున్న విశాలమైన రోడ్డు మీద పరుగెత్తుతుంది. ఈ ఊరెంతో బాగుంది. తాను ఇక్కడుండి పోతేనో?

అమ్మో ! యమలోకం పాడు పడదూ! లేకపోతే ఇక్కడే ఓ కొత్త యమలోకాన్ని సృష్టించి...పాతదానికి స్వస్తిపలికితే ఎలావుంటుందీ!" ఆలోచిస్తున్నాడు.

కాలింగ్‌బెల్ రెండుసార్లు మ్రోగటంతో వాష్‌రూమ్‌లోనుండి హడా వుడిగా బయటకు వచ్చి తలుపు తీసిన ప్రముఖరచయిత్రి కరుణప్రియ బిత్తర చూపులు చూసింది. కానీ వెంటనే స్పృహ తెచ్చుకున్న దానిలా నవ్వుతూ... రండి బాబాయిగారూ" అంది. ఆ పిలుపుకి గతుక్కుమన్నాడు యమ.

హడావుడిగా వంట ఇంట్లోకి నడిచి పళ్ళెంలో హారతి కర్పూరం వేసి.. వెలిగించి ... అంతకంటే హడావుడిగా వచ్చి ఆయనకు హారతి ఇచ్చి..."కుడికాలు పెట్టండి బాబాయిగారు" అన్నది.

ఆమె చెప్పినట్లే చేశాడు రాజు.

ఫామ్లీరూమ్‌లో సోఫాలో కూర్చున్నాడు రాజు. "బాబాయ్ ఏం తీసుకుంటారు ? కాఫీ, టీ, జ్యూస్", ఏదైనా ఫర్వాలేదమ్మా, కానీ తొందరగా వెళ్ళిపోవాలి. నువ్వేమో మా భటుల్ని మూడుసార్లు తిరిగి పంపించేశావు అందుకని నేనే బయల్దేరి వచ్చేసాను.

" క్షమించండి బాబాయ్య, అప్పుడు వాళ్ళొచ్చి నప్పుడు ఒకసారేమో ఎవరింటికో భోజనానికెళ్తున్నాం. రెండోసారేమో నేను కంప్యూటర్ కోర్సు చేస్తున్నాను. మూడోసారేమో మీ గురించి కథ వ్రాస్తున్నాను."

అమాయకంగా చెప్పిందామె.

"మరి ఇప్పుడైనా తీరుతుందా తల్లీ !"

నువ్వు సంవత్సరం క్రిందటే రావలసిన దానివి. నా పేరుతో కథలు వ్రాసీ-బొమ్మలు గీసీ నన్ను మరీ పి.వి.ని చెయ్యకు తల్లీ ! "

" పి.వి అంటే ?"

" ఆ అంటే పిచ్చి వెధవ అని అర్థం."

"అలాగా" నవ్విందామె.

" వచ్చేందుకు ప్రయత్నిస్తాను బాబాయిగారూ ...ముందర మీరు కాఫీ త్రాగండి" కాఫీ తెచ్చింది.

"అమ్మాయీ ఎప్పుడొస్తావో చెప్పమ్మా కచ్చితంగాను" అడిగాడు యమ.

ఒక్క వారం రోజుల్లో వెళ్దాం బాబయ్‌గారు, మీరూ యిక్కడే వుండండి.

" అలాకుదర్దమ్మా నేను మీ వీధి గుమ్మం దగ్గర సూక్ష్మరూపం ధరించి వుంటాను. మధ్య మధ్యా నీ పనెంత వరకైనాయో చూస్తుంటాను. సరేనా ? "

"సరే!" చేతులు జోడించిందామె.

వారం గడిచింది.

"కరుణా రెడీయోనా పాపా ?"

"అయ్యో లేదండీ నేను తోమవలసిన అంట్లు చాలా వున్నాయి. పిల్లలూ మా వారు ఇండియా వెళ్ళారుకదా! వచ్చేసరికి అరిసెలూ, జంతికలు చేద్దామని పిండి కలిపాను"

తలవంచుకుంది కరుణప్రియ, మరోవారంరోజులు గడిచాయి.

అమ్మడూ సిద్ధమేనా !

"అబ్బే లేదండీ... మేమీ ఊరువచ్చిన కొత్తలో ఈశ్వరమ్మ గారనే వాళ్ళింటికి భోజనానికి వెళ్ళాం.. మరి వాళ్ళను పిలిచి భోజనం పెట్టకుండా నేనొస్తే ఎట్లా ... ?

"మరి పిలువు"

"పిలిచాను నాలుగుసార్లు, వాళ్ళేమో రాలేదు. ఇప్పుడు నేనేం చెయ్యను ! ఈ పూటకూడా ఫోను చేశాను రమ్మనమని.. వాళ్ళేమో రానంటున్నారు. నేనంటే ఇష్టంలేదేమో ! ఇప్పుడెట్లా బాబాయ్ ! వాళ్ళొచ్చి యిక్కడ భోంచేస్తేకాని నేను నీతోరాను నువ్వే చెప్పు మర్యాద చెయ్యొద్దా !" గారాలు కురిసింది. "బహువచనం నుంచి ఏకవచన ప్రయోగం కూడా చేసేస్తోంది ! ఇదెక్కడి బాధరా దేవుడా !

నాకీ ఉద్యోగం ఎందుకొచ్చిందీ ! ఏం పాపం చేశాను నేను." భారంగా తల పట్టుకున్నాడు రాజు.

"ఏంటి బాబాయ్ తలనొప్పా?" మరుక్షణంలో తైలనాల్ తలనొప్పి మాత్ర ఎడ్వర్‌టైజ్‌మెంట్‌లా ఒక చేతిలో మంచినీళ్ళ గ్లాసూ ఇంకో చేతిలో ట్యాబ్‌లెట్‌తో ప్రత్యక్షమైంది కరుణ.

"నాకు తలనొప్పి లేదమ్మా" చెప్పాడాయన "ఈదేశంలో తలనొప్పి ఇట్లాగే వస్తుంది బాబాయ్, అది ఇతరులకే తెలుస్తుంది. మనకు తెలియదు. ఆయన సమాధానానికి ఎదురు చూడకుండా ఆయనగొంతులో మాత్రవేసి....నీళ్ళు పోసింది కరుణ. తెల్లబోయాడు యముడు.

ఈ సారి పదిరోజులు గడిచాయి.

" చిట్టితల్లీ ఆ ఈశ్వరమ్మగార్ని పిలవకపోతే ఏమీకాదు గానీ.... ఇంకా ఎంత కాలం నేనిట్లా పడిగాపులు !"

"నేను రానుగాక రాను ! వాళ్ళకు రుణపడి పోతాను. అప్పుడేమో మీరు మరేమో కాలే నూనె నా గొంతులో పోస్తారు. ఆ తరవాతేమో నేను వాళ్ళ ఇంట్లో నల్లపిల్లిగానో, తెల్లబొచ్చుకుక్కగానో, పచ్చటి పందికొక్కులాగానో పుడితే ఎట్లా ! అవి నేను భరించలేను..."

గట్టిగా ఏడవసాగిందామె.

" సావిత్రిని మించిపోయావే కరుణప్రియా ! నీకెలా నచ్చ చెప్పాలో నాకు చేతకావటం లేదు. మిగిలిన జనాన్ని తీసుకు పోయినట్లు బలవంతంగా తీసుకెళ్దామంటే... బాబాయ్‌గారూ

అంటూ నాకు లేని పోని దుఃఖం కల్గిస్తున్నావ్ కదా !

ఈ జి.ఎమ్.గాడికి అంటే గొడ్డుమోతువాడికి పుత్రికా వాత్సల్యం పొంగి పొర్లేట్లు చేసి నాముందరి కాళ్ళకు బంధం వేశావ్ కదా ! యమలోకంలో నాపని వాయిదా పడిపోతోంది. నువ్వేమో ఈ రకం. ఆ ఈశ్వరమ్మ గారిల్లెక్కడో చెప్పుతల్లీ నేను వెళ్ళి వాళ్ళను బ్రతిమాలో బామాలో పిల్చుకొస్తాను."

ఆయన గొంతు బాధతో జీరబోయింది.

"వద్దులే బాబాయ్, నాకోసం మిమ్మల్నంత కష్టపెట్టను," "మరి ఇంకెంతకాలం మీ గుమ్మంలో అనాధలా పడివుండమంటావ్ తల్లీ ! ఈ అవతారం క్షణక్షణం మార్చుకోవాలి బయటవాళ్ళకు కనపడటం ఇష్టంలేదుకదా నాకు. అలా అని తగుదునమ్మా అంటూ మీ ఇంట్లో తిష్ట వెయ్యటం అసలిష్టం లేదు".

"పోనీ ఒకపని చేద్దాం బాబాయ్, నేనిప్పుడు మీతో వస్తాను కానీ.. ఒక నెలరోజులయ్యాక నన్ను తిరిగి యిక్కడ దిగబెడతారా ?"

ఆశగా అడిగిందామె.

"మొదటిదే నాపని అమ్మడూ, రెండోది నాకు అసాధ్యం... అయినా ఇదెక్కడి శిక్షతల్లీ నాకు ఇంతకాలం యమలోకంలో పాపులకు శిక్షవిధించిన పాపానికి నాకీ శిక్ష కూతురిగా నువ్వు విధిస్తున్నావా ?"

" అరే.. ఎందుకా కన్నీరు బాబాయ్ !

శుభమా అని మీ కూతురింటికొచ్చారు. కూతుర్ని లక్షణంగా పసుపు కుంకుమల్తో తీసికెళ్ళాలను కున్నారు "కూతురో కుమ్మరి పురుగో కానీ... జగమొండి. ఇక్కడ తాను ఆత్మ హత్య చేసుకోవాల్సొచ్చేట్లుంది." విరక్తిగా అనుకున్నాడు యమ.

ఈ సారి పదిహేను రోజులైంది.

" ఏమ్మా కరుణా ! ఏమంటావ్ ?"

"ఏం లేదు డాడీ" ఇంకా కొన్ని పన్లున్నాయి.

"ఓసి నీ... తెలివి మండిపోనూ నన్ను నిజంగానే పి.ఎమ్.కె. అంటే పిచ్చిముండా కొడుకుని చేసి ఆడించావ్ గదా ! అది చాలక ఇప్పుడు వరసమార్చి పూర్తిగా తండ్రిని చేసి పారేశావే. పూర్వం భూలోకంలో బాలనాగమ్మ సినిమా వచ్చినప్పుడు ఆ సినిమాలో మాయల ఫకీరుండేవాడని విన్నాను. కానీ వాడు మోసగాడు. మరి నువ్వేమో నీమంచితనంతో కాలయాపన చేస్తున్నావ్ ! మరి దీన్ని మోసం అనాలని పించట్లేదు. కనీసం నీదగ్గర

రచయితల ట్రయినింగన్నా తీసుకోవాల్సింది. కాస్త మంచి భాషన్నా వచ్చేది. ఇప్పుడు నాకేమీ దిక్కుతోచటల్లేదే !" ఇవన్నీ మనసులో అనుకున్నాడు.

"తల్లీ ఇంతకీ ఈశ్వరమ్మగారు రాలేదా ?

"ఆమె వచ్చేట్టు లేరు డాడీ నా శాయశక్తులా ప్రయత్నించా...వు...హూ... ఫలితం లేదు. ఇకపోతే...మీకో పుస్తకం అంకితం ఇస్తున్నాను. కదా ! మీరే వుండి స్వయంగా ఆగ్రంథ స్వీకారం చేస్తే బాగుంటుంది. కృతి కర్తను నేనిక్కడే వున్నాను. మీరు కృతి భర్త. సమయానికి మీరు వచ్చారు కదా !" చెప్పిందామె...

"సంతోషం తల్లీ! ఇంక నాదార్న నన్ను వెళ్ళనివ్వు నీ ఇష్టం వచ్చినప్పుడు నువ్వు వద్దువుగాని.

అలనాడు సావిత్రి భర్త ప్రాణాలకోసం తనునా వెంటపడింది. విచిత్రం ఏమంటే నీప్రాణాల కోసం నీవెంట నేను పడాల్సొచ్చింది. సావిత్రి భర్తప్రాణాలు తిరిగి పొందగల్గింది. నువ్వు అంత కంటే ఎంతో చాకచక్యంగా పోస్ట్‌పోన్ చేస్తున్నావు. నీకు నా జోహార్లు !"

"లేదు డాడీ నాకు ఎంతోకాలం బ్రతకాలనే ఇచ్ఛలేదు. నేను నిజంగా ఫీలైన మాటలే మీకు చెప్పాను."

ప్రసన్నంగా నవ్విందామె.

"ఏదో సరదాగా కాలక్షేపానికి కథలు వ్రాస్తూన్న ఈ అభం శుభం తెలియని పిచ్చి తల్లినా తాను తీసుకుపోవాలని వచ్చింది.

వద్దు ! వద్దు. ఆమె భర్తా-పిల్లలతో పదికాలాల పాటు పచ్చగా వుండాలి."

యమరాజుకు ఆనంద భాష్పాలొచ్చాయి. ఆప్యాయంగా ఆమె తల నిమిరాడు. ఆయనకు పాదాభివందనం చేసింది కరుణప్రియ.

● ● ●

అది యమలోకంలో విరామ సమయం.

యమరాజు, చిత్రగుప్తుడూ ఇంపోర్టెడ్ వైట్ వైన్ త్రాగుతూ పిచ్చాపాటీ మాట్లాడుతున్నారు.

" బాస్ ! కెనడాలో మరో యమలోకం సృష్టించాలన్న తలంపుకలిగిందని చెప్పారుకదా ! మరి అమలు పరచలేదెందుకని ?" అడిగాడు గుప్తుడు.

"ప్రయత్నించాను. కానీ సాధ్యపడలేదు."

" ఏం ఎందుకని "

" వాళ్ళ హైటెక్ ధాటికి నేను తట్టుకోలేకపోయాను. అక్కడ కంప్యూటర్ లో లోటస్ వన్‌టూ త్రీ చేసేవరకూ ఒక పదేళ్ళకాలం పట్టేట్లుండి. ఎందుకొచ్చిన బాధ"

"మరి కరుణ ప్రియ ?"

" ఆ పిల్ల పిచ్చి అమాయకురాలు ఎవరింటికో ఓపూట భోజనానికెళ్ళిందట. వాళ్ళు ఎంత పిల్చినా తనింటికి రాలేదని దిగులు పడుతూ కూర్చుంది. మనందరం అనుకున్నట్లు ఎమ్. జి. కాదు. (మొండి ఘటం) ఎమ్. ఎమ్. పి. అంటే మరీ మంచి పిల్ల. ఆ అమ్మాయి చలిలో 'స్నో' షవల్ చెయ్యటం చూడలేక నేను చేశాను. అస్తమానం అంట్లగిన్నెలు తోమటం మానవులు ఎవరు చేసిన పాపకర్మకు వారే ఫలితం అనుభవించాలని నియమం వున్నట్లూ .... ఆ శిక్షా కార్యక్రమాలు.

ఎంతకాలమైనా వారికోసం వేచి వున్నట్లూ, ఆ సింకులో గిన్నెలు ఆ గృహిణి కోసం ఎన్ని గంటలైనా అలాగే ఎదురు చూస్తుంటాయి."

" వాటి విషయంలో కూడా సహాయం చేశారా ?" అడిగాడు చిత్ర.

" ఆ చేశాను " ఆ రెండురకాల శిక్షలూ నాకు నేను విధించుకున్నవి.

ఇంకా చెప్పాలంటే ఆ కరుణప్రియలాంటి ఎమ్.ఎమ్. ఎమ్. లకు (మరీ మంచి మనుషులకు) ఇక్కడ స్థానం లేదురా చిత్రా. ఆమెను మరో నలభై ఏళ్ళ వరకూ హాయిగా వుండనివ్వాలన్నదే నా ఆశయం. అప్పుడైనా డైరెక్ట్‌గా మన సరస్వతి దగ్గరకు పంపిద్దాం అక్కడ సరసుకి వీణ శృతి చెయ్యటం, కథలు ఫెయిర్ చెయ్యటం లాంటివి చేసే ఏర్పాటు చేద్దాం" చెప్పాడు యమరాజు.

" ఆలోచన బాగుంది సార్" అంటూ మరికాస్తవైన్ సర్వ్ చేశాడు చిత్రగుప్తుడు.

"చిత్రా, ఈ వైనుంది చూశావూ, దీనిదుంపతెగ, ఆ తేటదనం, స్వచ్ఛతా.. ఆహా ! ఆహా ఖుషీ ఖుషీ" అన్నాడు యమ.

" ఔను బాస్ మీ హృదయంలాగా నిష్కల్మషంగా" చెప్పాడు చిత్రగుప్తుడు.

# తెలుగు వైభవం

**శ్రీకాంత్ జూకా రెడ్డి**

హైద్రాబాద్. ఆంధ్రప్రదేశ్. తెలుగు దేశ రాజధాని. భారత దేశంలో అన్ని నగరాల్ని దలదన్నుతూ వేగంగా అభివృద్ధి సాధిస్తున్న నగరం. తెలుగు జాతికే మకుటాయమానంగా ఎదుగుతున్న నగరం. అయితే. నైజాం నవాబుల హైదరాబాద్ కంటే ముందే తెలుగు జాతి ఒక గొడుగు కింద నిలచి, దక్షణభారతావనిలో ఒక వెలుగు వెలిగింది. ఈ తెలుగు వైభవం నైజాం ప్రభువుల కంటే దాదాపు 200 సంవత్సరాల ముందే జరిగింది.

శాలివాహనుడి తర్వాత మధ్య కాలంలో తెలుగు సాహితీ సంస్కృత ప్రాభవాలు వైభవోపేతంగా విరాజిల్లిన ఈ కాలం రెండు వందల సంవత్సరాల పై మాటే. తెలుగు కళా సంస్కృతికి అద్దం పట్టిన ఈ కాలం ఒక తెలుగు స్వర్ణయుగం. ఈ తెలుగు వైభవ గత చరిత్రలోకి వెడితే....

950 ఏ.డి.

దక్షిణభారతదేశాన్ని ప్రముఖంగా పాలిస్తున్న రెండు రాజ్యాలలో ఒకటి చాళుక్యులది కాగా రెండోది రాష్ట్రకూటుల వంశం. రాష్ట్రకూటుల రాజ్యం ఉత్తర భారతం నుండి దక్షిణం వరకు విస్తరించి ఉండగా, చాళుక్యుల రాజ్య పరిధి దక్షిణాదికే పరిమితమై ఉండేది.

అయితే ఈ రెండు రాజ్యాలు నిరంతరంగా ఒకరికొకరు ఆక్రమణలు చేస్తూ ఉండేవారు. ఆ పరంపరలోనే చాణుక్య సేనలు దక్షిణంలో రాష్ట్రకూటుల భూభాగాన్ని (ప్రస్థుత ఆంధ్రప్రదేశ్‌లోని తెలంగాణప్రాంతం) ఆక్రమించడానికి బయలుదేరాయి. ఈ వార్త రాష్ట్రకూట మహారాజు కృష్ణకి చేరింది. ఈ విషయమై రాజు ప్రస్థుతం మంత్రితో సమావేశమై ఉన్నారు.

“దక్షిణంలో చాళుక్యుల దండయాత్రను తిప్పికొట్టడానికి పంపించిన మన సేనల వద్దనుండి సమాచారమేమైనా తెలిసిందా?” అన్నారు మహారాజు.

“ఇప్పటి వరకూ అందిన సమాచారం ప్రకారం, దక్షిణాదిన మన విశ్వాసపాత్రుడు, వీరుడు అయిన గండియానాయకుని అధ్వర్యంలో మన సేనలు చాళుక్యుల సేనను సమర్ధవంతగా ఎదుర్కొంటున్నాయి” అన్నారు మంత్రిగారు.

ఇంతలోనే యుద్ధ సమాచారంతో ప్రతీహారి ప్రవేశించాడు. రాజుగారు చెప్ప మన్నట్టుగా సైగ చేసారు.

"చాళుక్యుల యుద్ధంలో మనసేనలు విజయం సాధించాయి ప్రభూ ! అయితే" ... అని ఆగిపోయాడు ప్రతీహారి. మహారాజు ఏమిటి అన్నట్టుగా చూసారు.

అయితే యుద్ధంలో ప్రాణనష్ఠం అధికంగా జరిగింది. అంతేకాక మన నాయకుడు, వీరుడు గండియ మరణించాడు. మహారాజు ఆ వార్త విని చింతించారు. మంత్రితో సంప్రదించారు.

రాష్ట్రకూటుల సేవలో జీవితాన్ని త్యాగం చేసిన గండియా నాయకుని స్థానంలో అతని కొడుకు ఎరియాని నాయకునిగా నియమించాడు. అంతే కాక రాష్ట్రకూట దక్షిణఅధిపతిగా అతనిని నియమించాడు.

ఎరియా నాయకత్వం చేపట్టాడు. తరువాతి కాలంలో ఒక మహా సామ్రాజ్య స్థాపనకు ఇది నాందిగా చెప్పుకోవచ్చు. తెలుగు చరిత్రలో ఇది ఒక మహోన్నత ఘట్టం. శాలివాహనుడి తర్వాత తెలుగు రాజ్యాన్ని అఖండంగా ప్రభవింప చేసిన ఒక మహా సామ్రాజ్యానికి పునాది.

ఎరియా కాకతీపురాన్ని తన పట్టణంగా మార్చుకున్నాడు. క్రమంగా కాకతీపురం చిన్న పట్టణంగా అవతరించింది. తెలుగు రాష్ట్ర వైభవం పెరగడం ఆరంభించింది. కాలక్రమేణా ఎరియా నాయకుని స్థానంలో అతని మనవడు కాకర్త్య గుండ్యన నాయకత్వాన్ని తీసుకున్నాడు.

● ● ●

రాష్ట్ర కూటుల రాజ్య వైభవం ఇంకా కొనసాగుతూనే ఉంది. దక్షణాన క్రమంగా చాళుక్యుల ప్రాబల్యం తగ్గిపోయింది. చోళ రాజుల ఆధిక్యత పెరుగుతూ ఉండడంతో, చోళులకి చాళుక్యులకి నిరంతరం శతృత్వం కొనసాగింది.

కాకర్త్య గుండ్యన రాష్ట్రకూట సరిహద్దుల్ని, చాళుక్యుల, చోళుల బారి నుండి కాపాడుతున్నాడు.

ఇదే సమయంలో చాళుక్యుల రాజు "అమ్మ2" కి అతని సోదరుడు దానర్ణవుడికి మధ్య విభేధాలు పెరిగిపోయాయి. దానర్ణవుడికి సోదరుడు "అమ్మ2" స్థానంలో చాళుక్య సింహాసనం అధిష్టించాలని కోరిక.

చాళుక్యులని అణచడానికి ఇదే మంచి సమయం. దానర్ణవుడికి చోళరాజ్యం సాధించడానికి సహాయపడాలని రాష్ట్రకూట రాజునుండి కాకర్త్యగుండ్యనకి ఆజ్ఞలు వెళ్ళాయి. పర్యవసానం - చాళుక్యులకి, రాష్ట్రకూటులకీ మళ్ళీ యుద్ధం. దానర్ణవుడు తన సోదరుడు "అమ్మ2" కి ఎదురుగా పోట్లాడాడు. చాళుక్య సేనలు పరాజయమయ్యాయి. దానర్ణవుడు చాళుక్య రాజు అయ్యాడు.

సహాయానికి బహుమానంగా కాకర్త్య గుండ్యనకి 'నటవాది' అనే నగరాన్ని బహుకరించారు.......

రోజులు, నెలలు, సంవత్సరాలు గడుస్తున్నాయి.

కాకర్త్య కొడుకు బేతరాజు కాకతీపురాధీశుడు అయ్యాడు. చాళుక్యుల, చోళుల విభేధాలు కొనసాగుతూనే ఉన్నాయి.

1076 ఎ.డి. – 1100 ఎ.డి.

తరువాతి కాలంలో బేతరాజు కొడుకు ప్రోల 1 హనుమకొండని కాకతీపురంలో కలుపుకున్నాడు. హనుమకొండని రాజధానిగా సుస్థిరం చేసాడు. క్రమంగా దక్షిణభారతదేశంలో రాష్ట్రకూటుల, చాళుక్యుల ప్రాబల్యం తగ్గింది.

ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని ప్రోలుడి కొడుకు తమ ఆధీనంలో ఉన్న నగరాల్ని స్వంత రాజ్యంగా ప్రకటించుకున్నాడు. కాకతీపురంతో వెలసిన ఆరాజ్యం క్రమంగా కాకతీయ సామ్రాజ్యంగా అవతరించింది. కాకతీయ రాజ్య విస్తరణమొదలైంది. తెలంగాణప్రాంతం కలసిపోయింది. మంత్రకూటం (నూజివీడు) కాకతీయుల వశమైంది.

1158 ఎ.డి.

ప్రోలుడి మనవడు రుద్రదేవుడు కాకతీయ సామ్రాజ్యాన్ని అధిష్టించాడు. శత్రు రాజుల్ని తగ్గించాడు. కాకతీయ సరిహద్దులు పెరిగాయి. రాజ్య సరిహద్దులు పెరిగాయి. గోదావరీ తీరాన్ని ఆక్రమించుకొన్నారు. పలనాడు రాజుల్ని ఓడించాడు. ఆంధ్ర రాజుల వెలనాడు ప్రతిఘటన కాకతీయుల ప్రతాపానికి సరితూగలేదు. రాజ్యం – సామ్రాజ్యమయంది.

సంగీత, సాహిత్య కళలు విరాజిల్లాయి. తెలుగు సంస్కృతీ సౌరభాలు వికసించాయి. అయినా రుద్రదేవునికి ఏదో తపన, విశ్వగురువు బసవన్నని పిలిపించాడు.

కాకతీయ సామ్రాజ్య వైభవాల్ని తర్వాతి తరాలకి అందించే మార్గం చెప్పమని కోరాడు. దక్షిణభారతంలో వికసించి విరాజిల్లిన సామ్రాజ్యం చాళుక్యులది. వారిలాగే మనం కూడా వేయి స్థంభాలతో ఆలయ నిర్మాణం చేయాలని అన్నాడు. త్రిలింగంలో నుండి పుట్టిన తెలుగు భాషనూ సుస్థిరం చేయమన్నాడు.

రాజుగారు తలుచుకున్నారు. రుద్రుడు కరుణించాడు. రుద్రదేవుడు ఆజ్ఞాపించాడు. బసవన్న చెప్పినట్టుగా శివమతం విరాజిల్లింది. రాజధాని హనుమకొండలో శివాలయ నిర్మాణం

మొదలైంది. చాళుక్యుల పరంపరలో వేయి స్థంభాలతో శివాలయ నిర్మాణం పూర్తయింది. ప్రతి స్థంభానికి నగిషీలు చెక్కారు. గర్భగుడికి ఎదురుగా నల్లరాయితో చెక్కిన నందీశ్వరుడి విగ్రహం.

1195 ఎ.డి.

రుద్రదేవుని రాజ్యకాంక్ష తీరలేదు. దేవగిరి యాదవరాజు జైత్రపాలునితో కొడుకు గణపతి దేవునితో సహా యుద్ధానికి బయలుదేరాడు. జరిగిన యుద్ధంలో కాకతీయ సేనలు పరాజయమయ్యాయి. రుద్రదేవుడు యుద్ధంలో మరణించాడు. గణపతి దేవుడు చెరసాల పాలయ్యాడు.

కాకతీయ రాజ్యం అల్లకల్లోలమయింది. రాజులేని రాజ్యాన్ని సేనాని, వీరుడు అయిన రేచర్ల రుద్ర కాపాడాడు.

ఇటు యాదవ రాజు జైత్రపాలుడి పైన హోయసుల రాజుల దండయాత్రలు పెరిగాయి. వారి బారి నుండి తప్పించుకోవడానికి జైత్రపాలుడు కాకతీయులతో మిత్రత్వం పెంచుకున్నాడు. గణపతి దేవుడు విడుదల అయ్యాడు.

1198 ఎ.డి.

గణపతి దేవుడు కాకతీయ రాజ్యాన్ని అధిష్టించాడు. రాజ్యాన్ని విస్తరించాడు. తెలుగు భాష మాట్లాడే అన్ని ప్రాంతాల్ని కాకతీయ రాజ్యంలో కలుపుకున్నాడు.

గణపతిదేవుని పాలన కాకతీయుల వంశంలో ఒక స్వర్ణయుగం. కళలు విరాజిల్లాయి. రాజధానిగా హనుమకొండ వైభవం పెరిగింది. రాజ్యాన్ని సుభిక్షం చేయడానికి పథకాలు ఆలోచించాడు. అన్ని కాలాల్లోనూ పంటలు పండే విధంగా చెరువుని నిర్మించాలని తలపెట్టారు. ఈ మహా కార్యానికి అధిపతిగా రేచర్ల రుద్రని నియమించాడు. రాజ్యం నలుమూలలాగాలించారు, అటుకూరు దగ్గరలోని రణకూడే అనే ప్రదేశాన్ని అనువైనదిగా నిర్ణయించారు.

ఇక్కడ అందంగా అర్థచంద్రాకారంలో కొండలు. ప్రజలు కదిలారు. కర్షకులు కష్టించారు. కొండల ముందు నేలని తొలిచారు. చెరువుని తవ్వారు. దానిని ఆనుకొని ఆనకట్ట కట్టారు. నీళ్ళు నిలువ చేసారు. అవసరాలకి వాడారు. రాజ్యం సుభిక్షమయింది. కాకతీయ వైభవం నలుదిశలా వ్యాపించింది.

చెరువు పక్కనే ఆలయాన్ని నిర్మించాలని తలపెట్టారు. ప్రముఖ శిల్పి రామప్పని రప్పించారు. కాకతీయుల దైవ మైన శివుడికి ఆలయ నిర్మాణానికి ఆజ్ఞలు జారీ చేసారు. రాముడు కొలచిన శివుడి పేర మీద రామలింగేశ్వర స్వామి ఆలయ నిర్మాణం ప్రారంభమయింది. కాకతీయ

కళావైభవం వెలిగింది. రామాయణ, మహాభారత ఇతిహాసాల్లోని ముఖ్యమైన ఘటనలు దేవాలయనికి నగిషీలుగా వాడారు.

నక్షత్రాకారంలో నిర్మించిన గద్దె మీద అందంగా నగిషీలు చెక్కిన రాతి స్థంభాలపై ఆలయ నిర్మాణం కొనసాగింది. దక్షిణామూర్తి అయిన శివుడు లింగాన్ని దక్షిణముఖంగా ప్రతిష్టించారు. నందీశ్వరుడు కొలువైనాడు. ఆలయ నిర్మాణం పూర్తయింది. రామప్ప శిల్పి నిర్మించిన రామలింగేశ్వర ఆలయం రామప్ప ఆలయంగా ప్రసిద్ధి చెందింది.

రాజధాని హనుమకొండకి దగ్గరలో కోట నిర్మాణం మొదలయ్యింది. మూడు పెద్ద ప్రాకారాలతో కోట అలరించింది. కోట మధ్యలో స్వయంభూదేవి ఆలయం నిర్మితమయింది.

అదే సమయంలో ముచుకుందానదీ (మూసీ) తీరాన గల గుట్టలో ఒక గొల్లవాడికి దైవ విగ్రహం కనిపించిన విషయం కాకతీయ ప్రభువులకి తెలిసింది. వెంటనే అక్కడ ఒక కోట నిర్మించారు. గొల్లవాడు వెతికిన కొండ గనక కాలక్రమేణా అది గొల్లకొండ (గోల్కొండ) గా ప్రసిద్ధి చెందింది.

1262 ఎ.డి.

గణపతిదేవునికి కొడుకులు లేకపోవడంతో తన కూతురు రుద్రమ దేవిని మహారాణిగా ప్రతిష్టించాడు.

వరంగల్ కోట నిర్మాణం రుద్రమదేవి విజయవంతంగా పూర్తి చేసింది. గణపతి దేవునితో సమానంగా రాజ్యపాలన చేసిన రుద్రమదేవి, ప్రతాప రుద్ర దేవున్ని దత్తత తీసుకొని తన తర్వాత రాజ్యాధికారం అప్పజెప్పింది.

1280 ఎ.డి. లో కాకతీయ సింహాసనం చేబట్టిన ప్రతాప రుద్రదేవుడి కాలంలో కాకతీయ సామ్రాజ్యం క్షీణించడం మొదలైంది.

ఢిల్లీ సుల్తానుల దక్షిణభారత ఆక్రమణమొదలయ్యాక క్రమంగా వారి దాడులు కాకతీయుల మీద కూడా మొదలయ్యాయి.

1296ఎ.డి. లో ఢిల్లీ సుల్తాన్ సేనాని అల్లాఉద్దీన్ ఖిల్జీ నాయకత్వంలో కాకతీయుల మీద ఆక్రమణజరిపాడు. ఫలితంగా జరిగిన యుద్ధంలో కాకతీయులు వీరోచితంగా పోరాడారు. ఢిల్లీ సైన్యం ఓడిపోయింది. అయితే కాకతీయుల సైన్య బలం కూడా తగ్గింది. వెను తిరిగిన ఢిల్లీ సేనలు మళ్ళీ నెల రోజుల్లోనే ఎక్కువ సైన్యంతో దండయాత్ర చేసాయి.

ఈ సారి కాకతీయ సేనలు ఢిల్లీ సైన్యం ముందు నిలబడ లేకపోయాయి. ప్రతాపరుద్రుడు ఢిల్లీ సుల్తానుల బందీ అయిపోయాడు.

కాకతీయ సామ్రాజ్యం చివరి దశలోకి చేరింది. రాజులేని రాజ్యం అల్లకల్లోలమయింది. కాకతీయ సంపదతో ఢిల్లీ సేన బయలుదేరింది. ప్రతాపరుద్రునితో సహా. మార్గ మధ్యంలో సేనలు నర్మాదా తీరాన బస చేసాయి.

తెలవారుతోంది. ఢిల్లీ సైన్యం ప్రయాణానికి సన్నాహమవుతున్నది. అయితే ప్రతాపరుద్రుని శిబిరంలో ఎలాంటి అలజడి లేదు. అందరూ వెతకటం మొదలుపెట్టారు. ఢిల్లీ సేనలతో వీరోచితంగా పోరాడిన ప్రతాపరుద్రుని జాడ కోసం సేనాని వెతుకుతున్నాడు. అంతలోనే ప్రతాపరుద్రుని శవాన్ని నర్మాదానదిలో కనుగొన్నారు.

అఖండ తెలుగు కాకతీయ సామ్రాజ్యం వెలుగు ఆరిపోయింది. దాదాపు 220 సంవత్సరాలు వెలిగిన తెలుగు వైభవం ప్రాభవంకోల్పోయింది.

● ● ●

శ్రీకాంత్ జూకారెడ్డి గారు పుట్టి పెరిగింది హైద్రాబాద్‌లో. వారి తల్లిదండ్రులు మెదక్ మరియు వరంగల్ జిల్లాలకు చెందిన వారు. మెకానికల్ ఇంజనీరింగ్‌లో పట్టా పుచ్చుకున్నాక శ్రీకాంత్ గారు హైద్రాబాద్ దగ్గర ఇండియన్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలలో పనిచేశారు. 1993 లో ఆస్ట్రేలియాలోని సిడ్నికి వెళ్ళి 1999 వరకు అక్కడే నివసించారు. సిడ్నిలో ఉన్నప్పుడు అక్కడి తెలుగు సంఘం మరియు 'తెలుగుపలుకు' పత్రిక కార్యక్రమాలలో పాల్గొనేవారు. అక్కడ తెలుగు రేడియో కార్యక్రమాల్ని ప్రారంభించడంలో శ్రీకాంత్ గారు ముఖ్యపాత్ర వహించడమే కాకుండా, ఆకార్యక్రమానికి పలుమార్లు యాంకర్‌గా కూడా వ్యవహరించారు. శ్రీకాంత్ గారు 1999 లోయు.ఎస్.ఎ. కి వచ్చారు. బోస్టన్‌లో 2003 వరకూ ఉండి ప్రస్తుతం ఇండియానాలోని ఫిషర్స్‌లో ఉంటూ రోష్ కంపెనీకి సి.ఆర్.ఎమ్. కన్సల్టెంట్ గా పని చేస్తున్నారు. తెలుగు సంస్కృతికి సంబంధించిన కథలు వ్రాయాలని గ్రామాల గురించి మరియు మన సంస్కృతి గురించి ఆకథల ద్వారా అందరికీ చెప్పాలని శ్రీకాంత్ గారి అభిలాష.



# Publish your works in America Bharathi !

**Dear America Bharathi readers,**

Do you like to write in English or Telugu? If so, here is an invitation to you from America Bharathi, the magazine of American Telugu Association (ATA). America Bharathi is the first Telugu magazine in America and several thousands of members and non-members in USA and outside read it every quarter. In addition, we are also making the entire issue of America Bharathi available at our ATA website (www.ataworld.org) because of which the readership is several fold more making it a very prominent platform for conveying information about our Telugu community, life in the US, issues faced by Telugu people etc. In addition, we also would like to have articles towards educating our youth about our heritage. Please see below for categories of articles and consider contributing to America Bharathi:

## Articles in English:

1. (a) **Essays** on issues faced by Telugu people in US or India; (b) **Short stories** (fictional or non-fictional); (c) **Reports** on events or meetings of interest or significant value.
2. "**Our heritage**": (Regular feature based on contributions) To educate our youth on our Telugu culture, language, dances, traditions, history, values, remarkable personalities (past and present) etc. We will also consider articles addressing the above topics about India. Please contact Editor if you would like to write for this feature.
3. **"From the desktop of Telugu youth": (**Regular feature). This is a place for articles by our Telugu youth. Please encourage your children to write about topics that would be useful to community. Example topics include, but not limited to, their views about our culture, modern times, social service, interesting experiences during their trips to India. Although we are anticipating contributions from high school or college students, there is no lower or upper age limit. We will consider the works as long as the content and writing are acceptable.
4. "**Telugu Tejam**": Report about significant achievements of Telugu people in US. Report should include details about the impact of their work, description and significance of the award. A photograph and mini-biographical sketch of the awardee is preferred.
5. "**Spotlight**": Did your child or a child you know win a significant award, top prize or recognition in academics, cultural or social service oriented programs? Then, this is the place to highlight their achievements to serve as inspiration to fellow Telugu children. Article should include a mini-bio, a photo and a description of achievement(s).

## Articles in Telugu:

**Poems** (according to chandassu); **Kavithalu** (on relevant topics); **Short stories** (fictional or non-fictional); **2 or 3 part serials**; **reports** on significant meetings, activities and initiatives in US or Andhra Pradesh; **Cartoons and Jokes** (appropriate content and intent).
If you have questions on the relevance of your articles, please send an email to Chief Editor at: spkumpatla@hotmail.com

"All articles will be reviewed by America Bharathi committee members and/or invited reviewers with respect to the content, language and relevance to Telugu community. The decision of America Bharathi committee is final." The decision on acceptance of your article will be communicated to you soon after it is reviewed and found suitable. Accepted articles will be published in the immediate available issue and may be postponed to the next issue if the current issue is full. We will follow "first accepted – first published" basis.

The deadline to "receive" articles towards consideration for pre-convention (Jan – Mar 2008) issue of America Bharathi is **Monday, April 14, 2008**.

Address to send your articles:
**Siva Prasad Kumpatla**
**P.O. Box 68754**
**Indianapolis, IN 46268**

Electronic files of your articles (MS-word) or digital pictures (JPG format, 1 Mb or less in size) can be sent to: spkumpatla@hotmail.com. Everything else to be mailed to the address above.

Thank you in advance for your contributions -America Bharathi Committee

# Advertise in America Bharathi !

Dear Prospective Sponsor,

America Bharathi, the magazine of American Telugu Association (ATA) is a medium with a very large readership. It is the first Telugu magazine in America and several thousands of members and non-members in USA and outside read America Bharathi every quarter. Since we are also making the entire issue of America Bharathi available on our ATA website (www.ataworld.org), the readership is many times the previous number, making it a prominent platform. We hereby request you to consider sponsorship for America Bharathi. We are currently looking for Advertisement sponsors for the forthcoming pre-convention issue of America Bharathi. The suggested advertisement rates are as follows:

| | |
|---|---|
| Inside Back Cover (color): | $500 |
| Back Cover (3/4 page & color) | $500 |
| Inside Full Page | $250 |
| Inside ½ Page: | $150 |
| Inside ¼ Page: | $75 |
| Sponsorship (color): | $2500 |

For more information or if you have questions, please contact: Mr. Buchi Reddy, Chairperson – America Bharathi Trust, at:

By phone: 949-510-8590
By E-mail: HANAMKONDA@AOL.COM

Please mail your sponsorship check made payable to "American Telugu Association", to the following address along with your choice of advertisement, family picture, or business card to be published in the forthcoming issue of America Bharathi. Deadline is April 14, 2008.

Address to send your payments & Pictures/Ads:

Siva Prasad Kumpatla
P.O. Box 68754
Indianapolis, IN 46268

Thank you in advance for your support to American Telugu Association and America Bharathi magazine.

\- America Bharathi Trust Fund